క్లుప్తంగా

ముదిగుబ్బ సీఐగా యతీంద్ర



ముదిగుబ్బ: ముదిగుబ్బ సీఐగా యతీంద్ర శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న కంబగిరి రాముడు వీఆర్‌కు వెళ్లారు. పుట్టపర్తి దిశా పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న పి.యతీంద్ర బదిలీపై ముదిగుబ్బకు వచ్చారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ ఇందుకూరి నారాయణరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, కిరణ్‌మోహన్‌రెడ్డి, వెంగళ్‌రెడ్డి,, ద్వారకనాథ్‌రెడ్డి, చంద్రాయుడు, శ్రావణ్ తదితరులు సీఐని కలసి శుభాకాంక్షలు తెలిపారు.

నిజాయితీ చాటుకున్న కండక్టర్



అనిల్‌కుమార్‌కు ల్యాప్‌టాప్ అందజేస్తున్న ఆర్టీసీ అధికారులు, కండక్టర్

కదిరి అర్బన్: బస్సులో ఓ ప్రయాణికుడు మరచిపోయిన ల్యాప్‌టాప్‌ను తిరిగి ప్రయాణికుడికి అప్పగించి నిజాయితీ చాటుకున్నారు. ఓ కండక్టర్. వివరాలు.. ఈనెల 24న అనంతపురం-కదిరి ఎక్స్‌ప్రెస్ బస్సులో ఎస్కే యూనివర్సిటీ వద్ద పార్నపల్లికి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అనిల్ కుమార్ బస్సు ఎక్కాడు. బత్తలపల్లిలో బస్సు దిగేటపుడు ల్యాప్‌టాప్ బస్సులో మరచిపోయాడు. బ్యాగును గుర్తించిన బస్సు కండక్టర్ శంకర్ డిపోలో భద్రపరిచాడు. అనిల్‌కుమార్ టికెట్‌పై ఉన్న వివరాలతో కండక్టర్‌కు ఫోన్ చేసి విషయం తెలిపాడు. శుక్రవారం కదిరి డిపోలో మేనేజర్ మైనుద్దీన్ సమక్షంలో ల్యాప్‌టాప్‌ను అనిల్‌కుమార్‌కు అందజేశారు. నిజాయితీగా బ్యాగును భద్రపరచి ప్రయాణికుడికి అందజేసిన శంకర్‌ను తోటి ఉద్యోగులు అభినందించారు.

మహిళ ఆత్మహత్యాయత్నం

ధర్మవరం అర్బన్: పట్టణంలోని రాజేంద్రనగర్‌కు చెందిన భారతి శుక్రవారం ఆత్మహత్యాయం చేసింది. టూటౌన్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. భారతి కూలి మగ్గం నేస్తూ కుటుంబాన్ని పోషిస్తోంది. ఆమె భర్త నాగరాజు మూడేళ్ల క్రితం గుండెపోటుతో మృతి చెందాడు. అప్పటి నుంచి భర్త లేని జీవితం తనకెందుకంటూ తరచూ మనోవేదనకు గురయ్యేది. శుక్రవారం ఇంట్లో గుర్తు తెలియని మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ప్రథమ చికిత్స అందించారు. ప్రస్తుతం ఎలాంటి ప్రాణాపాయం లేదు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

స్ట్రాంగ్ రూమ్‌లో ఈవీఎం కంట్రోల్ యూనిట్ పరికరాలు



బందోబస్తు చేపట్టిన పోలీసులు

ధర్మవరం అర్బన్: రానున్న ఎన్నికల కోసం రాష్ట్ర ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు గురువారం రాత్రి బెంగళూరు భారత్ ఎలక్ట్రానిక్స్ నుంచి కొత్తగా తయారు చేసిన 4,400 కంట్రోల్ యూనిట్లను స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచినట్లు ఆర్డీఓ తిప్పేనాయక్ శుక్రవారం తెలిపారు. శ్రీసత్యసాయి జిల్లాకు 4,400 కంట్రోల్ యూనిట్లను పంపించగా వాటిని ధర్మవరం మార్కెట్‌యార్డులోని గోడౌన్‌లో భద్రపరిచామన్నారు. కలెక్టర్ అరుణ్‌బాబు, డీఆర్వో కొండయ్య, జిల్లా ఉన్నతాధికారులు విచ్చేసి వాటి వివరాలు తెలుసుకున్నారన్నారు. గోడౌన్‌ల వద్ద బందోబస్తుకు పోలీసులను నియమించామని తెలిపారు. ఇంకా 4,800 వీవీపీటీఎస్, 4,400 బ్యాలెట్ యూనిట్లు రావాల్సి ఉందని తెలిపారు. ఆ పరికరాలు కూడా త్వరలోనే వస్తాయన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ యుగేశ్వరి దేవి, డీఎస్పీ శ్రీనివాసులు, డిప్యూటీ ఎన్నికల తహసీల్దార్ అనిల్‌కుమార్ రెడ్డి, పాల్గొన్నారు.

చంద్రయాన్-3 విజయం దేశానికే గర్వకారణం



కోర్టు ప్రాంగణంలో సంబరాలు చేసుకున్న జడ్జిలు, న్యాయవాదులు

ధర్మవరం అర్బన్: చంద్రయాన్-3 విజయం భారతీయులందరికీ గర్వకారణమని సీనియర్ సివిల్ జడ్జి గీతావాణి, జూనియర్ సివిల్ జడ్జి శివపార్వతి, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మురళి తెలిపారు. పట్టణంలోని కోర్టు ప్రాంగణంలో శుక్రవారం ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చంద్రయాన్-3 విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. జడ్జిల సమక్షంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంపీ సుబ్బారావు కేక్ కట్ చేసి న్యాయవాదులకు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఆల్‌ఇండియా లాయర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సతీష్, రాష్ట్ర కమిటీ సభ్యుడు సూర్యచంద్ర, జిల్లా ఉపాధ్యక్షుడు ప్రసాద్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



ధర్మవరం అర్బన్: ఓ ఇంట్లో వరలక్ష్మీ వ్రతం పూజలు



బత్తలపల్లి: లక్ష్మీదేవి ఆలయంలో కుంకుమార్చన



పుట్టపర్తి టౌన్: సత్యమ్మ దేవతను అలంకరించిన దృశ్యం

వరాలివ్వు.. వరలక్ష్మీ మాత



బత్తలపల్లిలో మహాలక్ష్మీ విగ్రహాన్ని ఊరేగిస్తున్న దృశ్యం



కదిరి టౌన్: పూజలందుకున్న వరలక్ష్మీ దేవత

ధర్మవరం, కదిరి, పుట్టపర్తి, రాప్తాడు నియోజకవర్గాల్లో శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో ఆచరించారు. మహిళలు ఉదయాన్నే తలంటి స్నానాలు ఆచరించి, ఉపవాస దీక్షలు చేపట్టారు. రకరకాల పువ్వులు, పండ్లను అమ్మవారికి నైవేద్యంగా సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇళ్లలో కలశం ఏర్పాటు చేసుకుని, అందులో లక్ష్మీదేవిని కొలువుదీర్చారు. విఘ్న నివారణకు గణపతి పూజ చేశారు. మహిళలు పెద్ద ఎత్తున సామూహిక వ్రతంలో పాల్గొన్నారు. మంగళహారతితో వరలక్ష్మి వ్రతం ముగించారు. ముత్తయిదువులకు పసుపు కుంకుమ తాంబూలాలు సమర్పించారు. అలాగే బత్తలపల్లి, ధర్మవరం, కదిరి, తలుపుల, పుట్టపర్తిలోని ఆలయాల్లో మహిళలు పూజలు చేపట్టారు. – సాక్షినెట్‌వర్క్:



చెన్నేకొత్తపల్లి: బసంపల్లిలో వరలక్ష్మి వ్రతం



ముదిగుబ్బ: ప్రత్యేక అలంకరణలో వరలక్ష్మీ దేవి

ఏనాడైనా ప్రజల కోసం ఆలోచించారా?



కొడపగానిపల్లిలో పథకాల కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

- మేం అభివృద్ధి చేస్తుంటే విమర్శిస్తారా?
- టీడీపీ నాయకులపై ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ధ్వజం

కొత్తచెరువు: ప్రజలకు మంచి చేయాలన్న ఆలోచనతో ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఉన్నారు. అభివృద్ధి ఓర్వలేక చంద్రబాబు, టీడీపీ నాయకులు విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తిరుమలదేవరపల్లి, కొడపగానిపల్లి, కనిశెట్టిపల్లి, మైలేపల్లి, వేములేటిపల్లి గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు అందాయా? ఎవరైనా పథకాలు అందకపోతే తనకు తెలపాలని కోరారు. గ్రామంలో ఏవైనా ఇంటి పెండింగ్ బిల్లులు ఉన్నా, అర్హులైన వారికి ఇంటి పట్టాలు, పింఛన్లు రాకున్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. గ్రామాలను అభివృద్ధి చేయడం తమ లక్ష్యమన్నారు. అర్హులైన లబ్ధిదారుల ముంగిటకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి నవరత్నాల్లోని పథకాల్లో భాగంగా అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు మంచి చేయాలన్న ఆలోచన చంద్రబాబుకు ఏనాడు రాలేదని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి జగన్ పేదలకు మంచి చేస్తుంటే విమర్శలు చేయడం తగదన్నారు. అధికారంలో ఉండి తమలా ఏనాడైనా ప్రజల్లోకి వచ్చి వారి సమస్యలు విన్నారా? అని ప్రశ్నించారు. అనంతరం మైలేపల్లిలో అనారోగ్యంతో మంచానికే పరిమితమైన ఓ యువకుడికి ఆర్థికసాయం అందించారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక..

మండలంలోని కనిశెట్టిపల్లి గ్రామానికి చెందిన పలు టీడీపీ కుటుంబాలు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నాయి. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గ్రామానికి చెందిన బోయ గోపాల్, కురుబ నారాయణ స్వామి, మంగళప్రసాద్, బోయ చంద్రశేఖర్ తదితర టీడీపీ నాయకులు ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలు వేసి, సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ నారేపల్లి జగన్మోహన్ రెడ్డి, జడ్పీటీసీ గంగాదేవి, ఎంపీపీ భర్త రెడ్డప్పరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, సర్పంచులు అలివేలమ్మ, కేశవరెడ్డి, ఎంపిటిసిలు వరలక్ష్మి, సాంబశివారెడ్డి, మాజీ సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి, డైరెక్టర్ రామచంద్ర, నరసింహారెడ్డి, దాల్‌మిల్ సూరి, సురేంద్ర రెడ్డి, అంగడి సత్తి, చౌరెడ్డి, ధనుంజయ, డీలర్ లక్ష్మీనారాయణ రెడ్డి, కేశవరెడ్డి, వినోద్, పెయింటర్ కేశవ, కో-ఆప్షన్ సభ్యులు మున్వర్, పోతిరెడ్డి, మాజీ సర్పంచ్ సంజీవ రెడ్డి, అశ్వర్థ రెడ్డి, నాగభూషణ, సుబ్బారావు, తహసీల్దార్ రామాంజనేయ రెడ్డి, ఎంపీడీఓ సిద్దారెడ్డి పాల్గొన్నారు.

నాటుసారా అమ్మితే ఉపేక్షించం



నాటుసారాను ధ్వంసం చేస్తున్న పోలీసులు

పుట్టపర్తి టౌన్: ఎక్కడైనా నాటుసారా అమ్మినా, రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని అడిషనల్ ఎస్పీ విష్ణు హెచ్చరించారు. అడిషనల్ ఎస్పీ విష్ణు ఆదేశాలతో సెబ్, డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో జిల్లాలో ఒక టీమ్‌గా ఏర్పడి మూడు రోజుల పాటు దాడి చేశారు. నేలకోట తండా, గరుగుతండా, అడవిబ్రాహ్మణపల్లి తడా, రాళ్ల అనంతపురం తండాతో పాటు నల్లమాడ మండలం దొన్నికోట ప్రాంతాల్లోని నాటుసారా స్థావరాలపై దాడి చేశారు. కర్ణాటక రాష్ట్రం నుంచి తరలిస్తున్న 92 బాటిళ్ల హైవిస్కీ, 3 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. అలాగే నాటు సారా తయారు చేస్తున్న స్థావరాలను గుర్తించి 650 లీటర్ల పులియబెట్టిన నాటుసారా, నల్లబెల్లం ఊటను ధ్వంసం చేశారు. 2 కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ.. నాటుసారా రహిత ఆంధ్రప్రదేశ్‌గా మార్చడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందన్నారు.

వైఎస్సార్‌సీపీలో బీసీలకు పెద్దపీట



వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు అశ్వత్థకు పుష్పగుచ్ఛం అందిస్తున్న డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి



వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కేశప్పను సన్మానిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

నల్లమాడ: వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితులైన బీఆర్‌పీ కేశప్పను శుక్రవారం ఎంపీపీ డుంగావత్ సునీతాబాయి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కుళ్లాయినాయక్, నాయకుడు అంజి నాయక్ కలిశారు. దుశ్శాలువా, పూలమాలలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్టీ కోసం పనిచేసే వారికి గుర్తింపు లభిస్తుందన్నారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, ఇతర నాయకులకు బీఆర్‌పీ కేశప్ప కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో శంకర్‌నాయక్, నల్లప్ప నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తాడిమర్రి: వైఎస్సార్‌సీపీలో బీసీలకు సముచిత స్థానం లభిస్తోందని డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితులైన జొల్లిరెడ్డి అశ్వత్థను శుక్రవారం ఆయన నివాసంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు కలిశారు. ఈ సందర్భంగా జొల్లి రెడ్డి అశ్వత్థను శాలువాలు కప్పి, పూలమాలలు, పుష్పగుచ్ఛాలతో అభినందించారు. తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఘన విజయం సాధించి మరోసారి జగనన్న ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షులు వైటీ చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ సింగిల్‌విండో అధ్యక్షుడు పొరాళ్ల విజయభాస్కర్‌రెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ అల్లే సాయినాథ్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆర్వేటి రామాంజనేయులు, మాధవరెడ్డి, మల్లికార్జున నాయుడు, ఉప సర్పంచ్ తాడిమర్రి రమణా రెడ్డి, మారక శివారెడ్డి, సర్పంచులు శెట్టిపల్లి వెంకట నారాయణ, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నారా లోకేష్‌పై చర్యలు తీసుకోండి



పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా టౌన్ కన్వీనర్లు

ధర్మవరం: టీడీపీ నాయకులు చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, అచ్చం నాయుడిపై చర్యలు తీసుకోవాలని వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా టౌన్ కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, కో-కన్వీనర్లు టింకర్ షెక్షావలి, మహమ్మద్ రఫీ, ప్రకాష్‌రెడ్డి, వాల్మీకి దిలీప్ కోరారు. వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం సాయంత్రం సీఐ సుబ్రహ్మణ్యంను కలిసి ఫిర్యాదు చేశారు. 2019 నుంచి 2024 వరకు ఏ కార్యకర్త మీద ఎక్కువ కేసులు ఉంటాయో వారికే నామినేట్ పదవులు ఇస్తామంటూ నారా లోకేష్ రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేశారన్నారు.

ధర్మవరం రూరల్: శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న టీడీపీ నాయకులపై చర్యలు తీసుకోవాలని సోషల్ మీడియా నియోజకవర్గ కో-కన్వీనర్ చిరువర్ధన్‌రెడ్డి, మండల కన్వీనర్ ప్రవీణ్‌నాయక్ తదితరులు రూరల్ ఎస్‌ఐ ప్రదీప్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. నారా లోకేష్ పాదయాత్రలో కార్యకర్తలను రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నిస్తారని తెలిపారు. చంద్రబాబు నాయుడు, అచ్చం నాయుడు, లోకేష్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు.

మద్యం మత్తులో భార్యపై భర్త దాడి

కదిరి టౌన్: మద్యం మత్తులో భార్యపై భర్త దాడి చేసిన సంఘటన శుక్రవారం పట్టణంలో చోటుచేసుకుంది. వివరాలు.. భాస్కర్‌రెడ్డి, పుష్పావతి దంపతులు మున్సిపల్ పరిధిలోని ఆర్డీఓ కార్యాలయం ముందు హోటల్ పెట్టుకుని జీవనం సాగిస్తున్నారు. భాస్కర్‌రెడ్డి తన భార్య పుష్పావతిపై అనుమానంతో రోజు మద్యం సేవించి వచ్చి వేధించేవాడు. శుక్రవారం రాత్రి కూడా పూటుగా మద్యం సేవించి వచ్చిన భాస్కర్‌రెడ్డి.. భార్యపై దాడి చేశాడు. ఈ ఘటనలో పుష్పావతి తీవ్రంగా గాయపడటంతో కదిరి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి, చికిత్స చేయించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పట్టణ పోలీసులు తెలిపారు.

శ్రీశైలంలో అన్నదానానికి విరాళం



దాతలను సన్మానిస్తున్న ఏఈఓ

ముదిగుబ్బ: మండలంలోని మలకవేమల గ్రామానికి చెందిన బండి మల్లికార్జున, బండి నాగేశ్వరి తమ పెళ్లి రోజు సందర్భంగా శుక్రవారం శ్రీశైల మల్లికార్జున స్వామి ఆలయంలో అన్నదానానికి రూ.1,01,116 విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ఏఈఓ ఫణీధర్ ప్రసాద్ కుమార్ వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం స్వామి చిత్రపటాన్ని అందజేశారు.

సంక్షిప్త సమాచారం

అమడగూరు తహసీల్దార్‌గా అన్వర్ హుస్సేన్

అమడగూరు: మండల తహసీల్దార్‌గా అన్వర్ హుస్సేన్ నియమితుయ్యారు. అనంతపురం నుంచి వచ్చిన ఆయన శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు డెప్యుటేషన్‌పై కలెక్టర్ కార్యాలయానికి రీ సర్వే తహసీల్దార్‌గా వెళ్లారు. కాగా గతంలో ఉన్న ఎఫ్ఏసీ తహసీల్దార్ వెంకటరెడ్డి ఇన్‌చార్జ్ తహసీల్దార్‌గా కొనసాగనున్నారు.

ఈ-క్రాప్ నమోదు పరిశీలన

కనగానపల్లి: జియో ఫెన్సింగ్ యాప్ ద్వారా పంటల నమోదు (ఈ-క్రాప్) కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహిస్తున్నట్లు ఏడీఏ కృష్ణయ్య తెలిపారు. శుక్రవారం మండలంలోని మామిళ్లపల్లి గ్రామంలో ఆయన పంటల నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ పంటల నమోదును చేపట్టేందుకు ప్రభుత్వం జియో ఫెన్సింగ్ తయారు చేసిందన్నారు. ఈ- క్రాప్ నమోదు కార్యక్రమాన్ని సెప్టెంబర్ నెలాఖరు లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో వీఏఏ రుక్మిణీ పాల్గొన్నారు.

31న పార్కింగ్ హక్కులకు వేలం

కదిరి అర్బన్: మండల పరిధిలోని యర్రదొడ్డి గంగమ్మాలయంలో ఈనెల 31న వాహనాలు పార్కింగ్ చేసుకునే హక్కులకు వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ రామాంజినేయులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. రూ.30 వేలు డిపాజిట్ చెల్లించి వేలం పాటలో పాల్గొనవచ్చన్నారు. మరిన్ని వివరాలకు 9493374914 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

మార్మోగిన గోవింద నామస్మరణ



కల్యాణం తిలకిస్తున్న భక్తులు

బత్తలపల్లి: స్థానిక వడ్డెర కాలనీలో వెలసిన మహాలక్ష్మి దేవాలయం సమీపంలో పద్మావతి, శ్రీనివాస కళ్యాణ మండపం ప్రారంభోత్సవంలో భాగంగా శుక్రవారం ప్రత్యేక పూజలు చేపట్టాటరు. పురోహితులు ధర్మవరం అవధానం శ్రీనాథశర్మ, పవన్‌కుమార్‌శర్మతో కలిసి ఆలయ శాశ్వత ధర్మకర్త పూజారి మంజుల రమణయ్య ఆధ్వర్యంలో పద్మావతి, శ్రీనివాసులకు కల్యాణం జరిపించారు. అంతకుముందు గోపుర కలశ ప్రతిష్ఠ, మహాలక్ష్మీ హోమం, సుదర్శన హోమం జరిపించారు. మధ్యాహ్నం మహాపూర్ణాహుతి, గోపుర కలశ కుంభాభిషేకం అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. పద్మావతి అమ్మవారు, శ్రీనివాసుడి తరఫున పురోహితులు నిలుచుకుని ఎదురుకోళ్లోత్సవం నిర్వహించారు. విరాళాలు ఇచ్చిన దాతలను సన్మానించారు. వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

పుట్టపర్తి అర్బన్: మండలంలోని జగరాజుపల్లి వద్ద గురువారం నిర్వహించిన జిల్లాస్థాయి ఎడ్లబండ్ల పోటీల్లో కొత్తచెరువు మండలం పోతులకుంట గ్రామానికి చెందిన రాములు ఎద్దు తీవ్రంగా గాయపడింది. ఎద్దు వైద్య చికిత్సల కోసం ఎంపీపీ ఏవీ రమణారెడ్డి, సొసైటీ అధ్యక్షురాలు ఉషారాణి రూ.25 వేలు ఆర్థికసహాయాన్ని శుక్రవారం పెడపల్లిలో రైతుకు అందజేశారు.

గొడ్డువెలగలలో గ్రామసభ

గాండ్లపెంట: గొడ్డువెలగల గ్రామంలో శుక్రవారం సర్పంచ్ ఆంజనేయులు అధ్యక్షతన అటవీ పరిరక్షణ కమిటీ నియామకానికి గ్రామసభ నిర్వహించారు. గొడ్డువెలగలలో సచివాలయం ఉండటం వల్ల మారుమూల గ్రామాల నుంచి సచివాలయానికి వెళ్లాలంటే అటవీ ప్రాంతం మీదుగా వెళ్లాల్సి ఉందన్నారు. గొడ్డువెలగల-తుమ్మలబైలు మధ్యన అటవీ ప్రాంతంలో 550 మీటర్ల రోడ్డు వేయాలని కోరారు. అటవీశాఖ ఆధ్వర్యంలో పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేసి రోడ్డు వేసేందుకు అటవీశాఖ అనుమతులు కోరారు. ఎంపీపీ తాతం జగన్మోహన్, తుమ్మలబైలుతండా సర్పంచ్ రవీంద్రనాయక్, మండల ప్రత్యేక అధికారి మోహన్‌రామ్, ఎంపీడీఓ రామానాయక్, అటవీశాఖ సెక్షన్ అధికారి రామచంద్రా నాయక్, కార్యదర్శి బాషా పాల్గొన్నారు.

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

పుట్టపర్తి: బుక్కపట్నం మండలంలోని అగ్రహారం సచివాలయం పరిధిలో శనివారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరగనుంది. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి కార్యక్రమానికి హాజరవుతారని వైఎస్సార్‌సీపీ నాయకులు తెలిపారు.

పరామర్శ

ప్రశాంతి నిలయం: మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లికి చెందిన పక్రుద్దీన్ కుమారుడు జిలాన్ (43) కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతూ బెంగళూరులోని ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. జిలాన్ మృతదేహానికి పూలమాల వేసి నివాళిలర్పించారు. అధైర్యపడవద్దని ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా అండగా ఉంటామని మృతుడి భార్య షేక్ ఆషియా, తల్లి అస్మత్ బీకి భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పవన్ కుమార్, బీడుపల్లి పార్థసారధి రెడ్డి, లింగాల భాస్కర్‌రెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, సాయిరాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఓటరు సర్వే



మాట్లాడుతున్న ఆర్డీఓ రాఘవేంద్ర

నల్లచెరువు: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం కదిరి ఆర్డీఓ రాఘవేంద్ర బీఎల్వోలు, వీఆర్వోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ.. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అధికారులు గ్రామాల్లోని ప్రతి ఇంటికీ వెళ్లి ఓటరు సర్వేను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. దివ్యాంగులు వివరాలను ఫాం-8లో పొందుపరచాలని ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రవికుమార్, డిప్యూటీ తహసీల్దార్ ముకుంద, ఆర్ఐ అశోక్, వీఆర్వోలు ఓబులేసు, జ్యోతి, ఇమ్రాన్, రబ్బాని, అరవింద్, ముబారక్, తదితరులు పాల్గొన్నారు.

స్థలం విషయంలో వాగ్వాదం

అమడగూరు: ఓడీచెరువు మండలంలోని మహమ్మదాబాద్ క్రాస్‌లో 8 అడుగుల స్థలం విషయంలో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఎస్ఐ గోపి తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి. మహమ్మదాబాద్ క్రాస్‌కు చెందిన రంగారెడ్డి, వీరయ్య నివాసాలు పక్కపక్కనే ఉండటంతో మధ్యలో ఉన్న 8 అడుగుల స్థలం కోసం తహసీల్దార్ ఉత్తర్వుల మేరకు సర్వే చేపట్టారు. దీంతో ఇరువర్గాల వారు గొడవకు దిగారన్నారు. సీఐ రాజేంద్రనాథ్ యాదవ్ ఆధ్వర్యంలో ఇరువర్గాల వారితో మాట్లాడి సమస్య పరిష్కారం కోసం చర్యలు తీసుకున్నామన్నారు. పూర్వం నుంచి ఉన్న ప్రభుత్వ స్కెచ్ మేరకు కొలతలు వేయిస్తామన్నారు.


కాశీనాయన ఆశ్రమానికి విరాళాలు



విరాళాలను ఇస్తున్న చేనేత ప్రముఖులు

ధర్మవరం రూరల్: మండల పరిధిలోని గరుడంపల్లి సమీపంలో కాశీనాయన ఆశ్రమం వద్ద నూతనంగా నిర్మిస్తున్న వంటశాల కోసం పట్టణంలోని చేనేత ప్రముఖులు శుక్రవారం పెద్ద ఎత్తున విరాళాలు ఇచ్చారు. చేనేత ప్రముఖులు సిద్ది రాజేష్ రూ.50,116, కాచర్ల అంజి రూ.20,000, అలాగే బొమ్మిశెట్టి బాలరాజు రూ.15 వేలు, చింతా మారుతి రూ.5 వేలు, చింతా వాసు రూ.5 వేలు, డెకరేషన్ కృష్ణ రూ.5 వేల చొప్పున విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.

వైఎస్సార్‌సీపీ బలోపేతానికి కృషి చేయండి



ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డితో నూతన కార్యవర్గ సభ్యులు

ప్రశాంతి నిలయం: వైఎస్సార్‌సీపీ బలోపేతమే లక్ష్యంగా పని చేయాలని జిల్లా నూతన కమిటీలో స్థానం దక్కించుకున్న సభ్యులకు ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి సూచించారు. శుక్రవారం సాయంత్రం నూతన కమిటీ సభ్యులు ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన సభ్యులందరికీ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. నూతన కమిటీ ఎంపికలో అధిష్టానం అన్ని వర్గాలకు సమన్యాయం చేసిందన్నారు. అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులను బీసీలకు కేటాయించినట్లు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అత్యధిక మెజారిటీతో గెలిచేలా పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు బీఆర్‌పీ కేశప్ప, కోశాధికారి చెరువు భాస్కర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు రామాంజినాయక్, చెన్నకృష్ణ పాల్గొన్నారు.